
ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -274 పేజీలు - 08 వెల - 04/- శనివారం 9 ఆగస్టు 2025



## శిక్ష నాకా లేక నిందితులకా

న్యాయం కోసం ఇంకెన్నాళ్లు పోరాడాలి..?: సునీత

సీబీఐ విచారణపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశానని వెల్లడి

హింసలేని పులివెందుల కోసం పోరాడుతున్నానని ఉద్ఘాటన

# గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

-పాడేరులో పెద్ద ఎత్తున గిరజిన సంక్షేమ కార్యక్రమాలు

హాజరువుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

-రూ.7557 కోట్లు షెడ్యూల్డ్ -ట్రైబ్ కాంపోనెంట్ కింద ఖర్చు



**అమరావతి,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. మిగతాది 2లో...


## ఎపిలో నలుగురు జడ్జిలకు పదోన్నతి





అమరావతి, : :కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. పలు హైకోర్టుల్లో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న 16 మందిని పూర్తికాలం న్యాయమూర్తులుగా నియమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ సహా.. ఆరు రాష్ట్రాల్లో న్యాయమూర్తులకు పదోన్నతి ఇస్తూ.. కేంద్ర న్యాయశాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు న్యాయమూర్తులకు పదోన్నతి లభించింది. జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లకు పూర్తి స్థాయి జడ్జిలుగా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. 16 మంది హైకోర్టు జడ్జిలకు పదోన్నతి కల్పించాల్సిందిగా సుప్రీం కోర్టు కొలీజియం ఇటీవల సిఫార్సు చేసింది. అందుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో తాజాగా కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

## అటు చైనా ఇటు రష్యాతో

# బంధం బలంగా







### ట్రంప్ సుంకాల వేళ పుతిన్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితిపై చర్చించట్లు ప్రకటన

ఎస్సీఓ సదస్సుకు రండి... మోదీకి ఆహ్వానం పలికిన చైనా

ఈ నెలాఖరులో చైనాలో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సమావేశం

సదస్సుకు హాజరుకానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మోదీ పర్యటనను అధికారికంగా స్వాగతించిన చైనా ప్రభుత్వం

2020 గల్వాన్ ఘర్షణల తర్వాత మోదీకి ఇదే తొలి చైనా పర్యటన

సరిహద్దు వివాదంపై ఒప్పందం తర్వాత మెరుగవుతున్న సంబంధాలు



న్యూఢిల్లీ,**ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**

ట్రంప్ సుంకాల బెదరింపుల వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని మోదీ ఫోన్ చేశారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను ప్రధాని మోదీకి పుతిన్ వివరించినట్లు- తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు- ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. భారత్-రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతంమిగతాది 2లో...

## బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం



ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం

-తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం

వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి

-బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు

బెంగళూరు,,**ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:** ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. మిగతాది 2లో...

## భారీవర్షాలతో ఇక్కట్లు

అప్రమత్తంగా ఉండాలి సిఎం ఆదేశం

పొంగిప్రవహిస్తున్న మూసీ నది

ఈదులవాగులో కొట్టుకు పోతున్న కారును కాపాడిన స్థానికులు





## ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల

### వ్యాపార, సినీ, రాజకీయ ప్రముఖుల బ్లాక్‌మెయిల్

ఎన్నికల్లో పట్టుబడ్డ వందలకోట్లు కెసిఆర్ ఖాతాలోకి

భార్యాభర్తల ఫోన్లుకూడా ట్యాప్ చేసిన దుర్మార్గులు

అత్యధికంగా నా ఫోన్ ట్యాప్ జరిగింది

ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష వేసినా తక్కువే

సిట్ విచారణతో ఒరిగేదేమీ లేదు

సిబిఐ విచాణతోనే దొంగలను పట్టుకునే ఛాన్స్

సిట్ విచారణ అనంతరం మీడియాతో బండి సంజయ్



హైదరాబాద్,**ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోమారు డిమాండ్ చేశారు. ఇందులో లోతుగా విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లోని దిల్‌కుషా అతిథి గృహంలో సిట్ విచారణకు హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని ఆరోపించారు. అందుకే కేసీఆర్ కుటుంబానికి సీఎం క్లీన్ చిట్ ఇచ్చారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్‌కు అధికారాలు లేవని, విచారణతో కాలయాపన తప్ప ఇంకేం జరగదని అన్నారు. గతంలో భారత రాష్ట్ర సమితి దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని దుయ్యబట్టారు. సిబిఐ విచారణకు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో అత్యధికంగా నా ఫోన్ కాల్స్‌నే ట్యాప్ చేశారు. మిగతాది 2లో...

## నాణ్యత లోపిస్తే కఠిన చర్యలే!

హొటళ్లకు మంత్రి నాదెండ్ల హెచ్చరిక..

ఆహార నాణ్యత పాటించని హొటళ్లపై కఠిన చర్యలు

విశాఖలో 51 రెస్టారెంట్లలో 44 నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లు వెల్లడి



# బంధం బలంగా

(మొదటి పేజీ తరువాయి)

చేయడంపై ఇరువురు నేతలు తమ నిబద్ధతను చాటుకున్నట్లు- తెలిసింది. ఈ సందర్భంగా 23వ భారత్-రష్యా వార్షిక సదస్సులో భాగంగా ఈ ఏడాది చివరలో భారత్‌లో పర్యటించాలని పుతిన్‌కు ప్రధాని మోదీ ఆహ్వానించినట్లు- పీఎంవో వెల్లడించింది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన వేళ ప్రధాని మోదీ పుతిన్‌తో సంభాషించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపోతే ఇదే అంశంపై చర్చించేందుకు పుతిన్‌తో భారత భద్రతా సలహాదారు అజిత్ దోబల్ ఇప్పటికే మాస్కోలో ఉన్నారు. ఆయన పుతిన్‌తో భేటీ అయ్యారు. ఇరు దేశాలకు సంబంధించిన తాజా పరిస్థితులను వారు చర్చించారు.

భారత్, చైనా మధ్య సంబంధాల విషయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. ఈ నెలాఖరులో టియాంజిన్ నగరంలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్నట్లు చైనా శుక్రవారం అధికారికంగా ప్రకటించింది.ఈ ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో టియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనుంది. ఈ సమావేశానికి భారత ప్రధాని మోదీ వస్తున్న విషయాన్ని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ధృవీకరించారు. “ఎస్సీఓ టియాంజిన్ సదస్సు కోసం ప్రధాని మోదీ చైనాకు రావడాన్ని మేము స్వాగతిస్తున్నాం. అన్ని సభ్య దేశాల సమష్టి కృషితో ఈ సదస్సు విజయవంతమవుతుందని, ఎస్సీఓ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని విశ్వసిస్తున్నాం” అని ఆయన పేర్కొన్నారు. గల్వాన్ ఘర్షణల అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దాదాపు నాలుగేళ్ల పాటు సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగాయి. అయితే, ఇటీవలే వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి గస్తీ విషయంలో ఇరు దేశాల మధ్య ఒక అంగీకారం కుదరడంతో ప్రతిష్టంభన వీడింది. ఈ సానుకూల వాతావరణంలోనే ప్రధాని మోదీ పర్యటన ఖరారైంది. 2019 తర్వాత మోదీ చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం.

ఈ పర్యటనకు ముందు, ఇరు దేశాల మధ్య సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చేందుకు ఉన్నత స్థాయి సమావేశాలు జరిగాయి. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే చైనాలో పర్యటించారు. ముఖ్యంగా, ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడాలని, లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్ దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో గట్టిగా నొక్కి చెప్పారు.

భారత్, చైనా, రష్యా, పాకిస్థాన్ సహా మొత్తం పది దేశాలు సభ్యులుగా ఉన్న ఎస్సీఓను 2001లో స్థాపించారు. ఈసారి టియాంజిన్‌లో జరిగే సదస్సు, సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా వెల్లడించింది. సుమారు 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

# నాణ్యత లోపిస్తే కఠిన చర్యలే!

## హెూటళ్లకు మంత్రి నాదెండ్ల హెచ్చరిక..

**అమరావతి,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**

రాష్ట్రంలోని హెూటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులలో ఆహార నాణ్యతా ప్రమాణాలను గాలికొదిలితే కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, ఈ విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన తనిఖీలలో వెలుగు చూసిన వాస్తవాలు ఆందోళన కలిగిస్తున్నాయని మంత్రి తెలిపారు. అక్కడ తనిఖీ చేసిన 51 రెస్టారెంట్లలో ఏకంగా 44 చోట్ల ఆహార నాణ్యతా నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తున్నట్లు అధికారులు గుర్తించారని ఆయన వివరించారు. పాడైపోయిన ఆహారాన్ని వడ్డించడం, పరిశుభ్రత పాటించకపోవడం, హానికర రంగులు వాడటం వంటి అనేక లోపాలను గుర్తించి, వాటిపై చర్యలకు అవసరమైన ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు.“కొన్ని హెూటళ్ల నిర్వాహకులు నాసిరకం, హానికరమైన పదార్థాలను వంటకాలలో కలుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. దీనివల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు” అని నాదెండ్ల మనోహర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం కూడా చర్చించిందని, నిబంధనలు పాటించని సంస్థలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేస్తామని, నిబంధనలు మీరినట్లు తేలితే ఎంతటి పెద్ద సంస్థలపై అయినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజలు కూడా బయట ఆహారం తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యతపై ఏమాత్రం అనుమానం వచ్చినా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్ తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు- చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు- ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ- కోసం రూ. 2404 కోట్లు- ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీ-డీఏ చింతూరులో కమ్యూనిటీ- హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీ-డీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ- ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే నిర్మాణాలు పూర్తై ఆస్పత్రులు అందుబాటు-లోకి రానున్నాయి. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే జల్ జీవన్ మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లోని 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం రూ. 2,373 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టింది. 2026 నాటికి ఈ పనులు పూర్తి చేసి ఆదివాసీలు అందరికీ తాగునీరు అందుబాటు-లోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. డీఎస్సీ సహా వివిధ పోటీ-పరీక్షలకు గిరిజన యువతీ యువకులు సన్నద్ధం చేసేందుకు విశాఖ, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్లను

ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. 520కి పైగా రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చటం కోసం రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. 520కి పైగా పాఠశాల భవనాల నిర్మాణం కోసం రూ.64 కోట్లను కూడా ప్రభుత్వం వ్యయం చేస్తోంది. పార్వతీపురం మన్యంలో పూర్ణపాడు-కొమరాడ మధ్య నాగావళి నదిపై రూ.10 కోట్లతో హై లెవల్ వంతెనను కూడా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు ప్రపంచ బ్రాండ్ గా మారిన అరకు కాఫీని మరింత విస్తరించేందుకు వీలుగా మన్యంలో ఎ÷-లాంటేషన్ను పెంచేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కాఫీ పల్పింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు-చేయటంతో పాటు- ప్లాంటేషన్ విస్తరణ కోసం రూ.202 కోట్లను ప్రభుత్వం వ్యయం చేయనుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా పర్యాటక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.7557 కోట్ల రూపాయల్ని షెడ్యూల్డ్ -ట్రైబ్ కాంపోనెంట్ కింద కూటమి ప్రభుత్వం వ్యయం చేసింది. అధికారంలోకి వస్తూనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 4.82 లక్షల మంది గిరిజన కుటు-ంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోంది. అలాగే త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఇంటిపై సౌరఫలకాలను ఏర్పాటు- చేసేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,77,051 మంది గిరిజనులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం రూ.1,595 కోట్లు- ఖర్చు చేస్తోంది. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా 4,86,803 మంది గిరిజన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లను ప్రభుత్వం జమ చేసింది.

# శిక్ష నాకా లేక నిందితులకా

## న్యాయం కోసం ఇంకెన్నాళ్లు పోరాడాలి..?: సునీత

**ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**

తన తండ్రి, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులతో పాటు తాను కూడా ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరవుతున్నానని, అసలు శిక్ష నిందితులకా లేక తనకా అన్నది అర్థం కావడం లేదని ఆయన కుమార్తె డాక్టర్ సునీత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి 74వ జయంతి సందర్భంగా పులివెందులలోని ఆయన ఘాట్ వద్ద సునీత, ఆమె భర్త నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, కేసు విచారణలో జరుగుతున్న జాప్యంపై, గత ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.నిందితులంతా బయట స్వేచ్ఛగా తిరుగుతుంటే, న్యాయం కోసం తాను సుప్రీంకోర్టు నుంచి సీబీఐ కోర్టు వరకు తిరగాల్సి వస్తోందని సునీత వాపోయారు. “దాదాపు ఆరేళ్లు కావొస్తోంది. ఇంకా ఎంతకాలం ఈ పోరాటం చేయాలో తెలియడం లేదు. ప్రతి వాయిదాకు నిందితులతో పాటు నేను కూడా కోర్టుకు వెళ్తున్నాను. శిక్ష ఎవరికి పడుతోందో అర్థం కాని పరిస్థితి నెలకొంది,” అని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు.గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేసు విచారణను పూర్తిగా నీరుగార్చిందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. “నాన్న హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలో సాక్ష్యాలను చెరిపేశారు. రక్తాన్ని శుభ్రం చేయించారు. అప్పుడు పోలీసులు ఏం చేస్తున్నారు? వారిని బెదిరించారా లేక వారు తొత్తులుగా పనిచేశారా? వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అనుమానితులందరినీ విడిచిపెట్టారు. దర్యాప్తు అధికారులను మార్చేశారు. అనుమానం అవినాష్ రెడ్డి వైపు వెళ్తున్నప్పుడు, విచారణను అడ్డుకునే ప్రయత్నాలు చేశారు,” అని సునీత ఆరోపించారు.“గత ఐదేళ్లు అధికారంలో ఉండి, సాక్షులను బెదిరించి, కేసును నీరుగార్చిన వాళ్లు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని అడగడం హాస్యాస్పదంగా ఉంది,” అని ఆమె అన్నారు. ఈ కేసులో న్యాయం వేగంగా జరిగేలా మీడియా, ప్రజలు తమ వంతుగా ఒత్తిడి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చిన్నప్పుడు తమతో కలిసి ఆడుకున్న అవినాష్ రెడ్డి ఇలాంటి నేరానికి పాల్పడతాడని తాను కలలో కూడా ఊహించలేదని సునీత ఆవేదనతో పేర్కొన్నారు.సీబీఐ విచారణ అసంపూర్తిగా ఉందని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను. అప్పుడు పోలీసులను బెదిరించి సాక్ష్యాధారాలన్నీ తుడిపేశారు. ఇప్పుడు జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా మళ్లీ బెదిరించాలని చూస్తున్నారు. హింస లేని కొత్త పులివెందులను ప్రజలు చూడాలనుకుంటున్నారు. అందుకోసమే నేను పోరాడుతున్నాను” అని సునీత పేర్కొన్నారు.

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు .ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు. అంతేకాదు, కర్ణాటకతో పాటు- ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టుకుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా?అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు- నిర్వహించిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పద ఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్‌లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిఐపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

# భారీవర్షాలతో ఇక్కట్లు

**హైదరాబాద్,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**హైదరాబాద్ నగరంలో వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులు, వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాలనేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ప్రాణ నష్టం లేకుండా చూడాలన్నారు. సమీక్షకు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,సెక్రటరీ ఇలంబర్తి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ఈవీ నర్సింహా రెడ్డి, జేఎండీ పి.గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం వద్ద లోలెవల్ బ్రిడ్జి పై నుంచి మూసీ ప్రవాహం కొనసాగుతోంది. వరద ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉండటంతో వంతనపై ఎవరూ ప్రయాణించకుండా పోలీసులు బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు- చేశారు. దీంతో సంగెం పరిసర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భారీ వర్షం కురిసింది. బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద బ్రిడ్జి కింద నుంచి మూసీ ప్రవహిస్తోంది. రంగారెడ్డి, హైదరాబాద్. యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో మూసీ నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. చౌటుప్పల్ మండలంలో ఈదుల వాగు పొంగి ప్రవహించడంతో కారు కొట్టుకుపోయింది. స్థానికులు గమనించి ఏడుగురిని స్థానికులు కాపాడారు. కారు ఈదుల వాగు నుంచి వెళ్తుండగా ఒక్కసారిగా వరదలో కొట్టుకుపోయింది. స్థానికులు తాడు వేసి ఏడుగురిని బయటకు లాగారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంగం భీమలింగం దగ్గర మూసీ లెవెల్ వంతెన పైనుంచి ప్రవహిస్తుంది. మూసీ నది వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హిమాయత్ సాగర్ రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో మూసీ ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరీవాహక ప్రజలకు అధికారుల హెచ్చరికలు జారీ చేశారు. హుస్సేన్ సాగర్ కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో వేలకోట్ల వల : బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

నా కుటుంబ సభ్యులు, పని మనుషుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. భార్యాభర్తల ఫోన్లూ ట్యాప్ చేసి విన్నారు. నా వద్ద ఉన్న ఆధారాలు, సమాచారం అధికారులకు ఇచ్చాను. వాస్తవానికి మావోయిస్టులకు సంబంధించిన ఫోన్లు ట్యాప్ చేయాలి. కానీ, ఆ జాబితాలో మా పేర్లు పెట్టి ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మొదటిసారి వాంగ్మూలం ఇచ్చింది నేనే. కేసీఆర్ ప్రభుత్వం విచ్చలవిడిగా ఫోన్లు ట్యాప్ చేసింది. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. గత ప్రభుత్వంలో సాధారణ ఫోన్ కాల్స్ మాట్లాడేందుకు భయపడి వాట్సప్ కాల్స్ మాట్లాడేవాళ్లు. అప్పటి భారత రాష్ట్ర సమితి మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బండి అన్నారు. కేసీఆర్ కుమార్తె, అల్లుడి ఫోన్లు ట్యాప్ చేశారు. వారినీ విచారణకు పిలవాలి. ఎస్ఐబీని సొంత అవసరాలకు అడ్డాగా కేటీఆర్ మార్చారు.నాయకులు, లాయర్లు, వ్యాపారులు, సినీ నటులు,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ల ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. టీ-ఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు విచారిస్తున్న హైకోర్టు జడ్జి ఫోన్ కూడా ట్యాప్ చేశారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా అనేక లావాదేవీలకు సంబంధించి లబ్ధి పొందారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావు బాగోతం చెబుతుంటే నాకే సిగ్గనిపించింది. వారిద్దర్నీ సమాజం క్షమించదు. ఇద్దరికీ ఉరిశిక్ష వేస్తే ఒకేసారి చనిపోతారు.. క్షణక్షణం బాధపడాలి. మా కార్యకర్తలను, ఇతర పార్టీ నాయకులను క్షోభకు గురి చేశారు. ఇద్దరు నిందితులను కాపాడే ప్రయత్నం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. వ్యాపారుల లావాదేవీలు తెలుసుకొని కేటీఆర్ బ్లాక్‌మెయిలింగ్ చేశారని బండి అన్నారు.ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు దోచుకున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి వద్ద రూ.7 కోట్లు- పట్టుకున్నారు. ఆ డబ్బు ఏమైందో తెలియదు. చాలామంది నాయకుల వద్ద రూ.వందల కోట్లు- సీజ్ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన డబ్బులను కేసీఆర్, కేటీఆర్‌కు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు పంపారు. రూ.20 కోట్లు- దొరికితే.. కేసీఆర్, కేటీఆర్ ఫోన్ చేశాక రూ.2 కోట్లు- అవుతాయి. రూ. వేల కోట్లు- అక్రమాలు జరిగితే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకోదా? ఈడీకి లేఖ రాస్తే విచారణ జరుపుతుంది. సిట్ అధికారులు నిజాయితీ పరులు, వారిపై మాకు అనుమానం లేదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపైనే మా అనుమానం అంతా. ఫోన్లు ట్యాప్ చేసినట్లు- ఆధారాలున్నా ఎంతకాలం గడుపుతారు. కమిషన్లు వేసి కాలయాపన చేస్తారు. నివేదికలు ఇచ్చినా చర్యలు లేవు. ఏడాది గడిచినా ఒక్క నాయకుడిని అరెస్టు చేయలేదని బండి సంజయ్ అన్నారు. తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు- మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు- తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు- చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు- తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు. టీ-బీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు- బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్ అధికారులకు బండి సంజయ్ అందజేశారు. తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు- బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరించారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లాడారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 9 ఆగస్టు 2025

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లాలో కృతిమ యూరియా కొరతను అరికట్టి రైతులను ఆదుకోండి.

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 08:**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలుఈనెల 23 నుండి 25 వరకు ఒంగోలులో జరిగే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రామాంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుపై ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. సిపిఐ 100 సంవత్సరాలయిన సందర్భంగా మహాసభల్లో వంద కళారూపాలతో వెయ్యి మంది కళాకారులతో భారీ ప్రదర్శన నిర్వహిస్తుందన్నారు. నంద్యాల నుండి కూడా రాష్ట్ర మహాసభలకు భారీగా తరలి వెళ్లేందుకు నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మహాదేవపురం అనే గ్రామంలో ఒకే ఇంట్లో 80 ఓట్లున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారని, నిన్న ఇచ్చిన ప్రెస్ మీట్ లో భారీ స్థాయిలో ఎన్నికల కమిషన్ పై ఆరోపణలు గుప్పించారని పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల్లో పౌరసత్వాన్ని నిరూపించుకోవాలని ఎన్నికల కమిషన్ చెప్పడాన్ని ఆయన తప్పుపట్టారు. ఎన్నికల కమిషన్ తన పరిధి దాటి ప్రవర్తిస్తుందని ఆయన ఆరోపించారు. బీహార్ లో 60 నుండి 70 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని, వీటిని పార్లమెంట్లో చర్చిందేందుకు ఎందుకు అధికార పార్టీ అంగీకరించడం లేదని ఆయన నిలదీశారు. కేంద్రం అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టులను అంతమొందించి అక్కడి విలువైన సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ ఆగస్టు 23 నుండి 25 వరకు ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలు రాబోయే రాజకీయ పరిణామాల గురించి చర్చించేందుకు వేదిక కాబోతుందన్నారు. రైతులు మన జిల్లాలో తీవ్రంగా యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా అధికారులు యూరియా కంపెనీలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ముందస్తు వర్షాలు పడడం వల్ల 15 వేల హెక్టాల భూములు అదనంగా పంటలు వేసేందుకు సిద్ధమయ్యాయన్నారు. జిల్లాలో యూరియా కొరత వల్ల రైతు ఇబ్బందులు పడుతున్నారని వీటికి అధికారులు, మంత్రులు బాధ్యత వహించాలని ఆయన పేర్కొన్నారు. కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు సిపిఐ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి రఘువీరారెడ్డి పై ప్రభుత్వం విచారణకు ఆదేశించిందని, ఈయన అవినీతిపై తాము ఆనాడే చెప్పడం జరిగిందని, రేషన్ బియ్యం, అక్రమ వ్యాపారాలపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యులు మోట రాముడు, రమేష్, సుంకయ్య, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎన్నికల ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం.

**దొడ్డిదారిన అమలు చేస్తున్న పౌరసత్వ చట్ట సవరణను వ్యతిరేకించాలని పిలుపు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 08:**
బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఎన్నికల ఎ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదం. పౌరుల ఓటు హక్కును ప్రశ్నించే నిబంధనలు ఇందులో ఉ న్నాయి. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ వ్యవస్థ ఎన్నికల సంఘం. కానీ హెూంమంత్రి ఆదేశాలతో ఎ ఓటరు లిస్టుల్ని మార్చేసి లక్షలాది మందికి ఓటు హక్కు నిరాకరించి బిజెపికి రాజకీయ లబ్ది చేకూర్చాలన్న పథకం ఇది. రెండు నెలల్లో ఎన్నికలు జరుగబోతున్న బీహార్ లో ఈ ప్రత్యేక సునిశిత పరిశీలన లక్ష్యం ఆ రాష్ట్రంలో ఎన్డిఎ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవడం మాత్రమే కాదు, బిజెపి, ఆర్ఎస్ఎస్ మతతత్వ అజెండా అమలులో కీలకపరిణామం. ఈ ఎస్ఐఆర్ బీహారు మాత్రమే కాదు దేశమంతటా అమలు చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గత కొన్ని సంవత్సరాల క్రితం దేశవ్యాపితంగా ప్రజలు తిరస్కరించిన పౌరసత్వ చట్ట సవరణను (సిఎఎ), జాతీయ పౌరసత్వ రిజిష్టర్ (ఎన్సీఆర్) చట్టాలను ఎన్ఐర్ పేరుతో దొడ్డిదారిన అమలు చేయడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం సిద్ధమయింది. అందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆయుధంగా చేసుకుంది. బిజెపి మతతత్వ అజెండాలో భాగంగా అమలు చేస్తున్న ఎస్ఐఆర్ను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు ప్రజలకు పిలుపునిచ్చారు.

ఎస్ ఐ ఆర్ ను వ్యతిరేకిస్తూ గాంధీచౌక్ సెంటర్లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.వెంకట లింగం అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి డి. లక్ష్మణ్,పార్టీ సీనియర్ నాయకులు తోటమద్దులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ, కే.మహమ్మద్ గౌస్, మౌలాలి లతోపాటు పట్టణ కమిటీ సభ్యులు జైలాన్,గోపాల్ లతోపాటు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు 60 మంది పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నేడు బీహార్ - రేపు దేశమంతా బీహార్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పరిశీలన చేయనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం 2025 జూన్ 24న ఉత్తర్వు ఇచ్చింది. బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓలు) ఫారాలను ఇంటింటికీ పంపిణీ చేసి ఓటర్లు భర్తీ చేసిన తర్వాత సేకరించి పరిశీలిస్తారని, పైస్థాయి అధికారులు వాటిని మరోసారి పరిశీలించి నిర్ధారిస్తారని, ముసాయిదా ఓటర్ జాబితాలను 2025 ఆగష్టు1 లోగా ప్రచురించి, తుది జాబితాను 2025 సెప్టెంబరు 30లోగా సిద్ధం చేస్తామని ఆ ఉత్తర్వులో చెప్పారు. తాను భారత పౌరుడినని నిరూపించుకోవాల్సిన బాధ్యతను ఓటర్లపై పెట్టడమంటే రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు నిరాకరించడమేనని,ఓటర్ల జాబితా పూర్తిగా పరిశీలన కాకముందే బీహార్ లో పెద్దఎత్తున విదేశీ ఓటర్లు వున్నట్లు బయటపడ్డాయని కొన్ని మీడియా సంస్థలు, ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు ప్రచారాన్ని ప్రారంభించాయని, ఈ ప్రచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఖండించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని, ఎస్ఐర్ మీద సుప్రీంకోర్టులో వేసిన కేసును విచారించిన ధర్మాసనం ఓటరు ధృవీకరణకు ఎంచుకున్న 11 పత్రాల్లో ఆధార్ కార్డు, ఎన్నికల సంఘం ఇచ్చిన ఓటరు కార్డు, రేషన్ కార్డులు ఎందుకు లేవని, ఇప్పుడు ఎందుకు ఈ విచారణ చేస్తున్నారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. అయినా ఎన్నికల సంఘం ప్రజాభిప్రాయాన్ని, ప్రతిపక్షాల అభ్యంతరాలను లెక్క చేయకుండా తనదారిలో తాను పోతున్నది. బిజెపి దానికి వత్తాసు పలుకుతున్నది. ఈలోగా ప్రజల్లో మత దురభిప్రాయం వ్యాప్తి చేయడానికి విదేశీ ఓటర్లు వున్నారనే ప్రచారం పెద్ద ఎత్తున మతతత్వశక్తులు చేస్తున్నాయని వీటిని తిప్పి కొట్టేందుకు ప్రజలంతా ఎస్ఐఆర్ను వ్యతిరేకించాలని రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం ఎస్ఐఆర్ను ప్రయోగించి ఈసీని అడ్డుపెట్టుకుని కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను కోట్లల్లో చేర్చి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను లక్షల్లో తొలగించే ప్రయత్నం జరిగేలా చూస్తుందని, కేంద్రంలో అధికారం రావడానికి, మిగతా రాష్ట్రాలలో అనుకూలంగా కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేందుకు అనేక కుయుక్తులను పన్నుతుందని ఈ విధానాన్ని వ్యతిరేకించి ప్రజలంతా బిజెపి ప్రభుత్వం అనుసరించే పన్నాగాన్ని తిప్పి కొట్టాలని సిపిఎం పార్టీగా పిలుపునిచ్చారు.

# ఎరువులు అవసరానికి సరిపడిన నిల్వలున్నాయి..ఆందోళన చెందొద్దు.

**ఈనెలకు 1.65 లక్షల మె.ట.యూరియా అవసరం కాగా 2లక్షల టన్నులు ఉంది.**

**డిఏపి 70వేల టన్నులు అవసరం ఉండగా 88వేల టన్నులు ఉంది.**

**యూరియా వ్యవసాయేతర అవసరాలకు మళ్ళించకుండా చూడండి.**

**ఎరువులను దారిమళ్ళించకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించండి.**

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి, ఆగష్టు 08:** రాష్ట్రంలో ప్రస్తుతం రైతుల అవసరం మేరకు తగిన యూరియా,డిఏపి ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కావున రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన వ్యవసాయశాఖ అధికారులతో కలిసి జిల్లా కలక్టర్లతో ఈ విషయమై వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆగష్టు మాసానికి లక్షా 65 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో 2లక్షల 4వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు.అదే విధంగా డిఏపి 70 వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం 88 వేల 248 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని కావున రైతులు ఎవరూ ఎరువుల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిఎస్ స్పష్టం చేశారు. కాగా సబ్సిడైజ్డ్ యూరియాను అనగా ఎజియు(అగ్రిగ్రేడ్ యూరియా)పారిశ్రామిక అవసరాలకు అనగా ప్లైఉడ్, పెయింట్స్, యాడ్ బ్లూ మాన్యుఫ్యాక్చరింగ్,పశు,కోళ్ళ పరిశ్రమల యూనిట్లు,ఆక్వా రైతులు దానా కోసం వినియోగించేందుకు దారి మళ్ళించ కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లా స్థాయిలో వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులతో వెంటనే కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి రైతులకు పూర్తి స్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేగాక అక్కడక్కడా ఆకస్మిక తనిఖీలు చేపట్టి యూరియా దారి మళ్ళకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం అన్నధాత సుఖీభవ-పియం కిసాన్ కు సంబంధించి ఎన్పిసిఐ ఇన్ యాక్టివ్ మరియు ఇ-కెవైసి మ్యాపింగ్ కాని రైతుల ఖాతాలను వేగవంతంగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన రైతులందరికీ ఆనిధులు జమ అయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. ఈవీడియో సమావేశానికి వర్చువల్ గా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ సబ్సిడైజ్డ్ యూరియా వ్యవసాయేతర అవసరాలకు దారి మళ్ళించకుండా కలక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతకు ముందు వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్రంలో ఎరువుల లభ్యత గురించి వివరించారు. ఈసమావేశంలో జిల్లా కలక్టర్లు వర్చువల్ గా పాల్గొన్నారు.

# సోదర బంధానికి ప్రతీక రక్షా బంధన్.

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 08:**
గౌరవం, నమ్మకం, సోదర బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ లోని పార్లమెంట్ ఆవరణలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజీజుతో ఎంపీల అల్పాహార విందు సమావేశం జరిగింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజీజుతో, తోటి పార్లమెంటు సభ్యులతో కలిసి అల్పాహారం విందు జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఈ విందు సమావేశం హృదయపూర్వకంగా, అంతర్దృష్టితో కూడిన సంభాషణ జరిపే అదృష్టం లభించిందన్నారు. కేంద్ర మంత్రి వినయం, ప్రజా సేవ పట్ల అంకితభావం, జాతీయ సమస్యలపై లోతైన అవగాహన నిజంగా స్ఫూర్తిదాయకం అన్నారు. గౌరవం, నమ్మకం సోదర బంధానికి ప్రతీకగా ఉన్న రక్షా బంధాన్ని పురస్కరించుకొని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజీజుకు రాఖీ కట్టడం ఒక ప్రత్యేకమైన క్షణమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# స్మార్ట్ మీటర్లతో సామాన్యుల నడ్డి విరుగుతుంది.. జేఏసీ




**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 08:** కూటమి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విడిచిందుకే స్మార్ట్ మీటర్లకు అనుమతి ఇస్తోందని ఆళ్లగడ్డ జేఏసీ నాయకులు భాషా పేర్కొన్నారు. ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని జేఏసీ కార్యాలయంలో ప్రజా సంఘాలు కుల సంఘాలు హక్కుల సంఘాల నేతలతో స్మార్ట్ మీటర్ల పై వారు చర్చించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఆదాని, అంబానీ కుటుంబాలకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేవలు చేస్తున్నాయి తప్ప సామాన్యుల గోడు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల వాడకంతో విద్యుత్ బిల్లులు కట్టలేని పరిస్థితిలో సామాన్యుడు ఉన్నారని అన్నారు. స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదానీ అంబానీల సేవలే కాక సామాన్యుల ఆర్థిక స్థితిగతులపై కూడా దృష్టి సారించి స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా జాయింట్ సెక్రటరీ నాయకులు శ్రీనివాసులు, లాయర్ గౌస్,హ్యూమన్ రైట్స్ పెద్దన్న ఓబన్న, లాయర్ వలి, నూర్ భాష సంఘం నాయకులు దూదేకుల దస్తగిరి, జేఏసీ బైజన్, నూర్ భాష తదితరులు పాల్గొన్నారు.


# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 08:**
ఆగష్టు 8 న భారత స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మ వర్థంతి మరియు ఆగష్టు 8 న క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మ వర్థంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. 1) భారతదేశ స్వతంత్ర్య పోరాటంలో చివరి గొప్ప ఉద్యమం క్విట్ ఇండియా ఉద్యమం. క్విట్ ఇండియా అంటే ఇండియా వదిలి వెళ్ళమని అర్థం. క్రిప్స్ రాయబారం విఫలం అయిన తర్వాత 1922 ఆగస్టు 8న భారత జాతీయ నాయకులు క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చారు. ఈ ఉద్యమం సమయంలో గాంధీజీతో పాటు జాతీయ నాయకులు అందరూ అరెస్టు కాబడ్డారు. అప్పుడు జయప్రకాష్ నారాయణ, అరుణా అసఫ్ ఆలీ ఇలాంటి మొదలగు నాయకులు ఉద్యమాన్ని నడిపించారు. ఈ ఉద్యమం బ్రిటిష్ వారిపై తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చింది. ఈ ఉద్యమం తర్వాత మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది.మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు2) శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి కృష్ణాజిల్లా నందిగామ తాలూకా వీరులపాడులో మే 18, 1914లో వాసిరెడ్డి సీతారామయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు మరియు సంఘసేవకురాలు. అండమాన్ వెళ్ళి నేతాజీ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధురాలు సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి. మహిళ ఉద్యమాలలో, మద్యపాన వ్యతిరేక ఉద్యమాలలో ఎంతో పాటుపడింది. మహిళాభ్యుదయ సంస్థలో మల్లాది సుబ్బమ్మ తదితరులతో కలిసి మద్యపానానికి వ్యతిరేకముగా పోరాడింది. 1950లలో తెలుగు దేశం అనే పత్రిక నడిపింది.సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి పేరంట సమయంలో సైతం హరిజన స్త్రీలను ఆహ్వానించి అందరితో పాటు గౌరవించేవారు.ఈమె చివరి వరకు దేశ సేవకు అంకితమయ్యారు.ఈమె అగష్టు 8 - 2010 స్వర్గస్తులైనారు. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని విద్యార్థులందరూ సమాజసేవ లో భాగస్వాములై దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## పసుల వారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొని నూతన జంటను ఆశీర్వదించిన. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి.







**ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ ఆగస్టు 08:** శిరివెళ్ళ టౌన్ కు చెందిన వైస్సార్సీపీ నేత పసుల వీర భద్రుడు , భూమా కిషోర్ రెడ్డి అభిమాని ఉల్లి గురప్ప ల ఆహ్వానం మేరకు నంద్యాల పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో జరుగుతున్నటువంటి పసుల వీరభద్రుడు కుమారుడు పసుల వినయ్ కుమార్ వివాహానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూమా కిషోర్ రెడ్డికి కార్యనిర్వాహకులు బంధుమిత్రులు బ్యాండ్ వాయిద్యాలతో పూల మాలలతో స్వాగతం పలికారు.ఈ నూతన వధూవరులైన వినయ్ కుమార్ – శిరీషా దేవి లను భూమా కిషోర్ రెడ్డి ఆశీర్వదించారు.అనంతరం భూమా కిషోర్ రెడ్డి కి వైసీపీ నేతలు , పలువురు బందు మిత్రులు బోకేలను అందజేసి, పూల మాలలు వేసి సత్కరించారు.అనంతరం పెళ్లికి హాజరైన పెద్దలు చిన్నారులు భూమా కిషోర్ రెడ్డితో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో శిరివెళ్ళ మండలానికి చెందిన వైసీపీ సర్పంచులు , నాయకులు , పలు పార్టీలకి చెందిన ప్రముఖ నాయకులు , బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాల కోసం కాకుండా..

# ఆర్థిక లబ్ధి కోసమే కుందునది వెడల్పు..!

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 08:**

ప్రజల అవసరాల కోసం కాకుండా, ఇంకెవరో ఆర్థిక లబ్ధి కోసం చేపట్టిన కుందూనది వెడల్పు రాయలసీమకు మరణ శాసనం కాబోతున్నది. ఈ చర్య పర్యావరణ వినాశనానికి దారితీయడమేగాక, కుందూనది మీద చట్టబద్ధంగా చిన్నకారు రైతులు స్వయంగా ఏర్పాటు చేసుకున్న 1 లక్ష 25 వేల ఎకరాల ఎత్తిపోతల పథకాల సాగునీటికీ విఘాతం కలగజేస్తుంది. అంతేకాకుండా నది వెడల్పు పేరుతో వారి భూహక్కులను కూడా హరించి వేస్తుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కుందూనది సామర్థ్య పెంపు కార్యక్రమంలో భాగంగా పూడిక తీసివేసే కార్యక్రమాన్ని గత ప్రభుత్వం చేపట్టి అర్ధాంతరంగా ఆపేసిందని, దాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉన్నట్టుగా ఒక ప్రముఖ దినపత్రికలో వార్త వచ్చిన నేపథ్యంలో బొజ్జా స్పందిస్తూ%ా.

%ప్రజా వ్యతిరేక ప్రాజెక్టులకు కూడా "సమాజ మద్దతు కూడగట్టడానికి" తప్పుడు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేయడంలో ప్రభుత్వం తన చాకచక్యాన్ని ప్రదర్శిస్తోందేమోనని అనుమానాలను వ్యక్తం చేశారు.శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా ఒక ప్రకటన విడుదల చేస్తూ..బచావత్ ట్రిబ్యునల్, రాష్ట్ర విభజన చట్టం కృష్ణా జలాలపై హక్కులు కల్పించిన ఎస్ ఆర్ బి సి, తెలుగుగంగ, గాలేరు నగరి ప్రాజెక్టుల ద్వారా పంట పొలాలకు నీటిని అందించడంలో పాలకుల విఫలమయ్యారని విమర్శించారు. ఈ ప్రాజెక్టులకు నీటిని అందించడానికి కీలకమైన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ల నిర్మాణాలు పూర్తి అయినప్పటికీ ఈ నిర్మాణాల కొనసాగింపుగా



చేపట్టిన పైన పేర్కొన్న ప్రాజెక్టుల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండడం లేదా నిర్వహణ లేకపోవడం వలన ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టుకు నీరు చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 1500 కోట్ల రూపాయల నిధులతో ఈ ప్రాజెక్టుల పూర్తి ఆయకట్టుకు నీరు అందించవచ్చు. ఈ అంశాలకు ప్రాధాన్యత నిచ్చి నిర్మాణాలు పూర్తి చేస్తే కరువు పీడిత నంద్యాల, కడప జిల్లాలలోని ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరంగా నీరు అందించవచ్చు. ఆ దిశగా కార్యాచరణ చేపట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. అందువలన రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కృష్ణా జలాలు అందడం లేదని విచారం వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రాజెక్టులు వినియోగించుకోలేని ఈ కృష్ణా జలాలను కుందూనదికి మళ్లించి, కృత్రిమ వరదలు సృష్టిస్తూ రాయలసీమ పల్లెలు, పట్టణాలు, పంట పొలాలను జలమయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని అందించడానికి చేపట్టవలసిన అంశాలను ప్రచరించకుండా, నదిలో పూడిక తీయడానికి కుందూనదిలో కార్యక్రమం చేపట్టాల్సిన ఆవశ్యకతపై ఒక ప్రముఖ పత్రికలో వచ్చిన వార్త దిగ్భ్రాంతిని కలగజేస్తోందనీ.. నదిలో నీరు ప్రవహించిన తర్వాత మిగిలే ఇసుక ఆ ప్రాంతం యొక్క భూగర్భ జలాలు పెంచడానికి ఉపయోగపడే అంశం.. అయితే పాలకుల ఆజ్ఞ ప్రకారం నడుచుకునే అధికారులు నదిలో పూడిక తొలగించడం అనే సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇలాంటి వార్తలు వస్తున్నాయన్న అనుమానం కలుగుతోందన్నారు. ప్రజల కోసం కాకుండా ఎవరి లబ్ధి కోసమో చేపట్టిన కుందూనది వెడల్పు, లోతు చేసే కార్యక్రమము "ప్రజల కోసమే" అనే భావనను సమాజానికి కల్పించి, వారి మద్దతును కూడగట్టడానికి ఇలాంటి వార్తలను సృష్టించడంలో ప్రభుత్వాలు తమ చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు తప్పుడు భావజాలం ఎక్కించి ప్రజల మద్దతుకు కూడగట్టుకుంటూ, ప్రజా సంక్షేమానికి వ్యతిరేకంగా చేపట్టే ప్రాజెక్టులపట్ల సమాజాన్ని జాగృతి చేయాల్సిన బాధ్యత ఆలోచనపరులు, మేధావులు, పర్యావరణ పరిరక్షకుల పైన మరింత పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణ వినాశనానికి కారణమయ్యే కుందూనది వెడల్పును నిలుపుదల చేసే లాగా, సాగు నీటి హక్కులతో రాయలసీమలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టుకు నీరు చేరేలాగా పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా ఆలోచన పరులు, మేధావులు, పర్యావరణ పరిరక్షకులు కృషి చేయాలని బొజ్జా విజ్ఞప్తి చేసారు.

# బీసీ లపై చిత్త శుద్ధి ఉన్న ఏకైక పార్టీ టీడీపీ.

**బీసీ లపై దాడులు చేసేది, అణగదొక్కేది వైసీపీ. -నాడు బీసీ లపై దాడి చేసి, అక్రమ కేసులు పెట్టింది మీరు కదా.?**





**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 08:**

మహానందిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బీసీ లను రెచ్చగొట్టే విధంగా వైసీపీ నాయకులు, టిడిపి ప్రభుత్వం పై బురద జల్లే విధంగా ప్రచారం చేస్తున్నారని మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన తెలుగంగ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ చింతం క్రాంతి కుమార్ యాదవ్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీసీ లపై దాడులు చేసి అక్రమ కేసులు బనాయించింది వైసీపీ ప్రభుత్వం కదా? పుంగనూరు రామచంద్ర యాదవ్ ఇంటిమీదకు వెళ్లి దాడి చేసింది మీరు కదా? అప్పుడు గుర్తుకు రాలేదా బీసీ లపై దుర్జన్యం చేస్తున్నారని. ఇదే మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన ఓ వైసీపీ నాయకుడు టీడీపీ ప్రభుత్వంపై బురద జల్లడానికి బీసీ లను రెచ్చగొట్టే విధంగా గురువారంనాడు నంద్యాలలో బీసీ లకు రక్షణ కరువైందంటూ మాట్లాడటం గమనార్హం. ఇదే మహానంది లో నయీ బ్రాహ్మనుడు అయిన సుబ్బారాయుడు అనే బీసీ క్యక్తి టీడీపీ కండువా వేసుకున్నాడని దేవస్థాన పరిధిలో ఉన్న బార్బర్ షాప్ ను తీయించాలని ఎన్నో పన్నాగాలు చేశారు. ఇలాంటివి ఇంకా ఎన్నెన్నో దౌర్జన్యాలు చేసింది వైసీపీ ప్రభుత్వం. బీసీలపై చిత్తశుద్ధి ఉన్న ఏకైక ప్రభుత్వం ఏది అంటే అది ఒక టీడీపీ ప్రభుత్వమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కంచర్ల శివ, ఉల్లి మధు, చిన్న రంగస్వామి, సుదర్శన్ రెడ్డి, రాముడు, గంగిశెట్టి మల్లికార్జునరావు, గుద్దేటి నాగరాజు, ఆర్ఎస్ శ్రీను, రామచంద్రుడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేరూరు ఆలయ భూముల వేలం పాటలు మరచిన అధికారులు.

**బీడు భూములుగా దర్శనం ఇస్తున్న విలువైన ఆలయ భూములు.**



**ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఆగస్టు 08:**రుద్రవరం మండల పరిధిలోని పేరూరు గ్రామంలో ఉన్నటువంటి విలువైన ఆలయ భూముల వేలం పాటలను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మరిచిపోయారు. వేలం పాటలు నిర్వహించకపోవడం పాత కౌలు దారులకు అప్పగించకపోవడం వల్ల విలువైన సాగ భూములు భీడు భూములుగా దర్శనమిస్తున్నాయని పేరూరు గ్రామ రైతులు విమర్శిస్తున్నారు. ప్రతి గ్రామంలో ఆలయ భూములను వేలం పాటలు నిర్వహించి కౌలుదారులకు అనుమతులు మంజూరు చేయగా పేరూరులో ఎందుకు వేలంపాటలు నిర్వహించలేదని గ్రామ రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యపు మత్తును వీడి ఆలయ భూముల వేలం పాటలు నిర్వహించి అధిక వేలంపాటదారులకు కౌలు అనుమతి ఇచ్చే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని పేరూరు గ్రామ రైతులు పేర్కొంటున్నారు.

# యావత్ కార్మిక వర్గ ఐక్యమే సిఐటియు లక్ష్యం.

**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఆగస్టు 08:**

శ్రీశైలం మండల మహాసభ మల్లికార్జున అధ్యక్షతన సున్నిపెంటలోని రెడ్ల కళ్యాణమండపంలో జరిగినది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం చిన్న మారెన్న డి నాగరాజు మాట్లాడుతూ ఐక్య పోరాటం నినాదంతో దేశంలోని అన్ని సమరశీల పోరాటంలో సిఐటియు అగ్రభాగాన ఉంది. నిరంకుశ పాలనకు నిదర్శనమైన 1975లో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ ని దేశంలోనే ఎదిరించిన ఏకైక ట్రేడ్ యూనియన్ సిఐటియు కార్మిక హక్కులన్నీ కాలరాచిన ఇతర సంఘాలన్నీ ఎమర్జెన్సీకి భజన చేశాయి సిఐటియు ఒక్కటే ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా నికరంగా పోరాటం చేసిందని వారు అన్నారు. 1991 నుంచి కేంద్రంలోని ప్రభుత్వాల సరణీకరణ విధానలు అమలు చేస్తున్నాయి పెట్టుబడిదారులకు పెద్దపీట వేస్తున్నాయి దేశంలోని భారీ పరిశ్రమలు భూములు, ఘనులు, సముద్రతీరం మొదలైనవన్నీ కారు చౌకగా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు రాష్ట్ర ప్రభుత్వాలు భజన చేస్తున్నాయి ఈ సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాటం చేస్తున్న సంఘం సిఐటియు. గత 11 సంవత్సరాల నుంచి కేంద్రంలోని బిజెపి మోడీ రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నాయి. బిజెపి హిందూ మతోన్మాదాన్ని




రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తెచ్చి పాలన సాగిస్తున్నది. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుంది పచ్చి కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తుంది. పెట్టుబడిదారుల దోపిడికి అడ్డంగా ఉన్నాయని 29 కార్మిక చట్టాలు మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్లు తెచ్చింది.ఉన్న పెన్షన్ పోయింది అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతనాలు లేవు ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ లు అమలు కావడం లేదు. స్కీం వర్కర్లకు జీతాలు పెంచడం లేదు బిల్డింగ్ మైనింగ్ బీడీ కార్మికుల సంక్షేమం కోసం చెస్సు వసూలు చేసి కార్మికుల సంక్షేమ బోర్డును రెగ్యులర్గా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న మూడు లక్షల 50 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచకుండా వారి శ్రమను ప్రభుత్వాలు దోచుకుంటున్నాయి. కాంట్రాక్టు కార్మికులు జీవితకాలం పనిచేసిన ఎలాంటి ప్రయోజనాలు లేకుండా రిటర్న్ అవుతున్నారు. భారీ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయినా విశాఖ స్టీల్ ప్లాంట్ లో 5000 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖపట్నం కాపాడుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదు. స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల్లో కార్మిక వర్గం ఎప్పుడు ఇన్ని కష్టాలు ఎదుర్కోలేదు. పాలకులు పెట్టుబడిదారులు ఒక్కటై కార్మిక వర్గం పై దాడి చేస్తున్నారు. సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గమే కానీ ప్రభుత్వ విధానాల వల్ల ఆ శ్రామిక వర్గమే చావలేక బతకలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యావత్ కార్మిక వర్గం ఐక్యమే చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గాలకు వ్యతిరేకంగా కార్మిక హక్కులు కాపాడుకోవడానికి ఐక్యమై పోరాటాలు చేయాలని వాళ్ళు పిలుపునిచ్చారు. అనంతరం నూతన సిఐటియు కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు డి నాగరాజు ఉపాధ్యక్షులు ఎం మల్లికార్జున మల్లేశ్వరి ప్రధాన కార్యదర్శిగా చిన్న మారెన్న సహాయ కార్యదర్శి అబ్రహాము జెడ్డా నాగరాజు కోశాధికారి కొదమలయోబు కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు బాలరాజు బోడుక నాయక్ మరియమ్మ నారాయణమ్మ వెంకట శివుడు బలరాం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో హమాలి యూనియన్ ఫారెస్ట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ భవనిర్మాణ కార్మిక సంఘం యూనియన్ స్కావెంజర్స్ యూనియన్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ష్మి మొక్కు చెల్లించుకున్న అభిమానిని కలిసిన సీఎం



ఏపీకి చంద్రబాబు సీఎం అయితే 108 దేవాలయాల్లో సంకీర్తనా గానం చేస్తానని మొక్కుకున్న గాయని వరలక్ష్మి శుక్రవారం ముఖ్యమంత్రిని కలిశారు. రాష్ట్రం విడిపోయాక ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం అవ్వాలనేదే తన బలమైన నమ్మకమని తెలిపారు. అందుకే చంద్రబాబు సీఎం కావాలని కోరుకుంటూ 108 దేవాలయాల్లో సంగీత కచేరీలు చేస్తానని మొక్కుకున్నట్టు సీఎంకు వివరించారు. మంగళగిరిలో పుట్టిన తాను ముంబైలో స్థిరపడ్డానని... కానీ జన్మభూమిపై మమకారాన్ని వదులుకోలేదని వరలక్ష్మి చెప్పారు.

సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొక్కు చెల్లించుకునేందుకు అన్నవరం దేవస్థానంలో తొలి కచేరీ నిర్వహించానని.. ఏపీతో పాటు మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో తాను సంగీత కచేరీ నిర్వహించానని సీఎంకు చెప్పారు. చివరి కచేరీ దుర్గమ్మ సన్నిధిలో నిర్వహించానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తాను నిర్వహించిన కచేరీల వివరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కచేరీలకు సంబంధించి వరలక్ష్మి రాసుకున్న పుస్తకాన్ని చంద్రబాబు పరిశీలించి సంతకం చేశారు. తన పట్ల వరలక్ష్మి చూపిన అభిమానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని కోరుకున్న వరలక్ష్మి లాంటి వాళ్లు తనకు అండగా నిలవడం, రాష్ట్రం కోసం, తన కోసం దేవుళ్లను ప్రార్థించడం వల్లే ప్రజల అభిమానానికి, కార్యకర్తల కష్టానికి దైవ కృప తోడైందని చంద్రబాబు అన్నారు. వరలక్ష్మి లాంటి అభిమానులు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. వరలక్ష్మితో పాటు ఆమె సోదరుడు శ్రీ భాష్యం రంగనాథ్ కూడా సీఎం చంద్రబాబును కలిశారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

## ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు





**విశాఖపట్నం,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
సృష్టి ఫెర్టిలిటీ– కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు– ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ– సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు–ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు– పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటు–వంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.
------

# ఆవరిస్తున్న క్యుములో నింబస్

## భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక

**హైదరాబాద్,,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**



రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే దక్షిణ తెలంగాణకు భారీ వర్ష సూచన ఉన్నట్టు–వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనంతో మరో నాలుగు రోజులు వానలు దంచికొట్టనున్నాయని పేర్కొంది. నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక క్యుములో నింబస్ మేఘాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. శుక్రవారం సాయంత్రం కూడా నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నిన్నటి అంత వర్షం కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్ష సూచన లేదన్నారు. సాయంత్రం వేళ పలుచోట్ల ఉరుములు, మెరుపులు సంభవించనున్నాయి.మరో ఐదు రోజులపాటు– తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. 9, 10 తేదీల్లో నల్గొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 11, 12వ తేదీల్లో తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. 13వ తేదీన తెలంగాణలోని అన్ని జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.
------

# వరుస సెలవులతో గ్రామాలకు జనాలు

## ఆర్టీసీ బస్టాండ్లలో పడిగాపులు



**హైదరాబాద్,,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
ఈ నెల 9వ తేదీ శనివారం రాఖీ పండుగ నేపథ్యంలో అక్కాచెల్లెళ్లు తమ సోదరుల వద్దకు వెళ్లేందుకు పయనమయ్యారు. దీంతో ఆడబిడ్డలందరూ ఆయా బస్టాండ్లకు చేరుకుంటున్నారు. కానీ సరిపడా బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంలోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో జిల్లాలకు వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూస్తున్నారు. కానీ బస్సులు సమయానికి రాకపోవడంతో ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. పండుగల వేళ ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు ఏర్పాటు– చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. శ్రావణ శుక్రవారం, రేపు రాఖీ పండుగ, ఆదివారం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు కూడా తమ సొంతూర్లకు వెళ్లేందుకు బస్టాండ్లకు చేరుకోవడంతో ప్రయాణికులతో బస్టాండ్ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. బస్సులు తగినన్ని లేకపోవడంతో ప్రయాణికులందరూ ఆర్టీసీ అధికారులను ఆరా తీసారు.

# ఇరువురి జీవితాల్లో వెలుగును ప్రసాదించిన రెంటాల లక్ష్మీనారాయణ.

## - రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 21వ నేత్ర సేకరణ కార్యక్రమం






**ఆంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు 08:**
రెడ్ క్రాస్ జిల్లా మాజీ వైస్ చైర్మన్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ ఎండి, కాత్యాయని గ్రూప్ అధినేత మారుతి కుమార్ తండ్రి రెంటాల లక్ష్మీనారాయణ ఆకస్మికంగా చనిపోవడంతో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నేత్రములు సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ తెలిపారు. మారుతి టౌన్షిప్ లోని తన నివాసంలో రెంటాల లక్ష్మీనారాయణ నిన్నటి దినమున హార్ట్ ఎటాక్ తో ఆకస్మికంగా మృతి చెందడంతో మారుతి కుమార్, రెడ్ క్రాస్ మాజీ చైర్మన్ దస్తగిరి పర్ల దృష్టికి తీసుకుపోవడంతో కర్నూల్లోని రెడ్ క్రాస్ ఐ బ్యాంకు బృందానికి తెలియపరచగా వారి సిబ్బంది ఈరోజు ఉదయము లక్ష్మీనారాయణ నేత్రంలను సేకరించడం జరిగిందని, గత సంవత్సరం ఆగస్టు 25వ తేదీన మారుతి కుమార్ తల్లి శ్యామలమ్మ నేత్రదానంతో నంద్యాల పట్టణంలో ఈ ప్రక్రియను మొదలు పెట్టడం జరిగిందని, అప్పటినుండి ఎంతో మంది కి అవగాహన కల్పించమని దాదాపు 38 మందికి పైగా నేత్రదానానికి ముందుకు రాగా, వారి ఆరోగ్య రీత్యా ఇప్పటివరకు 20 మంది ద్వారా నేత్రములు సేకరించి 40 మందికి వెలుగును ప్రసాదించడం జరిగిందని ఆనంద్ గురూజీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మాజీ చైర్మన్ దస్తగిరి పర్ల, రెడ్ క్రాస్ ప్యాటర్న్ సభ్యులు రెంటాల చేతన ఆదిత్య, బైసాని రమేష్, లక్ష్మీనారాయణ గారి సోదరులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు
రెడ్ క్రాస్ మాజీ వైస్ చైర్మన్ మారుతి కుమార్ మాట్లాడుతూ గత ఆగస్టు 25న మా అమ్మ చనిపోయారని, ఇప్పుడు నాన్నగారు చనిపోయారు వీరి నేత్రములు సజీవంగా ఉండి ఇంకా సమాజాన్ని చూడాలని ఆలోచనతో మా అమ్మ నాన్న ఇంకా సమాజాన్ని చూస్తుంటారు అనే ఒక భావనతో నేత్రదానం చేయడం జరిగిందని, అగ్నిలో కాలి బూడిద అయ్యే మట్టిలో కలిసిపోయే ఈ శరీరాన్ని ఈ కళ్ళను వృధా చేయకుండా ప్రతి ఒక్కరు కూడా నేత్రదానం చేసి ఎంతమంది జీవితాల్లో వెలుగును ప్రసాదించిన వారు కావాలని తెలిపారు.
దస్తగిరి పర్ల మాట్లాడుతూ చనిపోయిన వెంటనే రెడ్ క్రాస్ కు సమాచారం అందించినచో మా బృందాన్ని పంపడం జరుగుతుందని అలాగే నేత్రదానం చేయదలచిన వారు చనిపోయిన శరీరాన్ని ఫ్రీజర్ లో వెంటనే పెట్టినప్పుడు దాదాపు 12 గంటల వరకు నేత్రములు సేకరించవచ్చని అలాగే ఫ్రీజర్ అందుబాటులో లేనప్పుడు సిప్లాక్స్ ఐ డ్రాప్స్ ప్రతి అరగంటకు ఒకసారి వేస్తూ ఉంటే ఆరేడు గంటలకు పైగా నేత్రములు సేకరించవచ్చని తెలిపారు.

# క్యాన్సర్ చికిత్సలో కీలక ముందడుగు..

## క్యాన్సర్ రోగుల్లో ప్రాణాంతక బరువు నష్టానికి కొత్త పరిష్కారం

**మెదడు, కాలేయం మధ్య దెబ్బతిన్న సంబంధమే అసలు కారణమని గుర్తింపు**

**వేగస్ నాడిని తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా సమస్యను అధిగమించవచ్చని వెల్లడి**

**ఎలుకలపై జరిపిన ప్రయోగాల్లో సానుకూల ఫలితాలు**

**త్వరలోనే అందుబాటులోకి రానున్న చికిత్స.. రోగులకు పెరగనున్న ఆయుష్షు**



**ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
క్యాన్సర్ రోగుల పాలిట శాపంగా మారిన తీవ్రమైన బరువు నష్టం సమస్యకు (కాచెక్సియా) త్వరలోనే పరిష్కారం లభించే అవకాశం కనిపిస్తోంది. మెదడు, కాలేయం మధ్య దెబ్బతిన్న సమాచార వ్యవస్థను సరిదిద్దడం ద్వారా ఈ ప్రాణాంతక పరిస్థితిని నివారించవచ్చని శాస్త్రవేత్తల తాజా అధ్యయనం సూచిస్తోంది. ఇప్పటికే క్లినికల్ ట్రయల్స్ దశలో ఉన్న ఈ కొత్త చికిత్సా విధానం అందుబాటులోకి వస్తే, క్యాన్సర్ రోగుల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, వారి ఆయుష్షు కూడా పెరిగే అవకాశం ఉంది.క్యాన్సర్ సంబంధిత మరణాల్లో దాదాపు మూడో వంతుకు కాచెక్సియానే కారణం. ఈ సిండ్రోమ్ బారిన పడిన రోగులు కండరాలను, శరీరంలోని కొవ్వును కోల్పోయి విపరీతంగా బరువు తగ్గిపోతారు. ముఖ్యంగా పాంక్రియాటిక్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బాధితుల్లో దాదాపు 85 శాతం మంది ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇది రోగి శరీరాన్ని బలహీనపరచడమే కాకుండా, క్యాన్సర్ చికిత్సలకు శరీరం స్పందించే సామర్థ్యాన్ని కూడా తగ్గిస్తుంది.ఇజ్రాయెల్‌కు చెందిన వీజ్‌మన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీ ఎండీ అండర్సన్ క్యాన్సర్ సెంటర్ పరిశోధకులు ఈ సమస్య మూలాలపై దృష్టి సారించారు. క్యాన్సర్ కారణంగా శరీరంలో ఏర్పడే ఇన్‌ఫ్లమేషన్, మెదడును కాలేయంతో కలిపే 'వేగస్ నాడి' పనితీరును దెబ్బతీస్తుందని గుర్తించారు. దీని ఫలితంగా కాలేయ జీవక్రియలు అస్తవ్యస్తమై, శరీరం వేగంగా క్షీణించడం మొదలవుతుందని వారి అధ్యయనంలో తేలింది. డాక్టర్ నామా డార్జీ, డాక్టర్ అలీషా గారెట్ నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన వివరాలను ప్రఖ్యాత 'సెల్' జర్నల్‌లో ప్రచురించింది. ఈ సిద్ధాంతాన్ని పరీక్షించేందుకు, పరిశోధకులు ఎలుకలపై ప్రయోగాలు చేశారు. కాచెక్సియా సమస్య ఉన్న ఎలుకలలో కుడి వైపు వేగస్ నాడి కార్యకలాపాలను శస్త్రచికిత్స అవసరం లేని (నాన్–ఇన్వేసివ్) పద్ధతిలో తాత్కాలికంగా నిలిపివేశారు. ఆశ్చర్యకరంగా, ఈ ప్రక్రియతో ఎలుకలలో బరువు తగ్గడం ఆగడమే కాకుండా, కీమోథెరపీకి అవి మెరుగ్గా స్పందించాయి. వాటి ఆరోగ్యం మెరుగుపడి, ఎక్కువ కాలం జీవించాయని పరిశోధకులు తెలిపారు. ఈ పద్ధతిలో ఉపయోగించే టెక్నాలజీ ఇప్పటికే వైద్యపరంగా ఆమోదం పొంది ఉండటంతో, త్వరలోనే మనుషులకు అందుబాటులోకి వస్తుందని శాస్త్రవేత్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆవిష్కరణ, మెదడు–శరీరం మధ్య కమ్యూనికేషన్ మన ఆరోగ్యంపై ఎంత కీలక పాత్ర పోషిస్తుందో మరోసారి స్పష్టం చేస్తోంది.

# వైసీపీపై ఉన్న కోపాన్ని వైఎస్ఆర్ విగ్రహాల మీద చూపిస్తారా?

**నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించారన్న షర్మిల**

**వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదని స్పష్టీకరణ**

**కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అని విమర్శలు**



**ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తొలగించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై ఉన్న రాజకీయ కోపాన్ని ప్రజానాయకుడు వైఎస్ఆర్ విగ్రహాలపై చూపించడం దారుణమని ఆమె విమర్శించారు."వైఎస్ఆర్ గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చివరి క్షణం వరకు ప్రజల కోసం తన ప్రాణాలను అర్పించారు. ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికి దిశానిర్దేశం చేశాయి. అలాంటి మహానేత పేరు పెట్టుకున్నంత మాత్రాన వైఎస్ఆర్... వైసీపీ సొంతం కాదు, పేటెంట్ హక్కు కాదు. తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడి విగ్రహాలను కూల్చడం ఎక్కడి దిక్కుమాలిన చర్య?" అని షర్మిల ప్రశ్నించారు.
నందిగామ గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహం చుట్టూ వైసీపీ ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించడంపై తమకు అభ్యంతరం లేదని, కానీ అదే సాకుతో విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆమె స్పష్టం చేశారు. "మహానేత మరణం తర్వాత నాటి ప్రభుత్వం గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించింది. ఇప్పుడు ఆ విగ్రహాన్ని తొలగించడం కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం" అని ఆమె వ్యాఖ్యానించారు.
వైఎస్ఆర్ విగ్రహాలను కూల్చడం ద్వారా ప్రజాభిమానాన్ని దెబ్బతీయాలన్న ఉద్దేశం స్పష్టమవుతోందని షర్మిల విమర్శించారు. "వైసీపీకి వైఎస్ఆర్ విగ్రహాలకు సంబంధం లేదు. ఆ విగ్రహాలను కూల్చడం ద్వారా ప్రజల మనోభావాలను అవమానపరుస్తున్నారు. తొలగించిన చోట వెంటనే రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలి. లేకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నాం" అని ఆమె హితవు పలికారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత.

## స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 08:**



మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ఒక ఉద్యమంగా చేపట్టాలని స్ఫూర్తి సేవా సమితి సభ్యులు అన్నారు. శుక్రవారం నాడు డోన్ పట్టణానికి చెందిన యువకుడు హుసేన్ పుట్టినరోజు సందర్భంగా హుసేన్ కుటుంబ సభ్యులు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని మహాత్మ జ్యోతి రావ్ బాపూలే గురుకుల స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. హుసేన్ 38 వ పుట్టినరోజు సందర్భంగా 38 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న హుసేన్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ హుసేన్ పుట్టినరోజు సందర్భంగా పర్యావరణ హితం కోరుతూ మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుసేన్, ఆయన కుటుంబ సభ్యులు, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, వసంత్, ఫిజికల్ డైరెక్టర్ మోహన్ గౌడ్, విద్యార్థి సంఘం నాయకులు తెలుగు విజయ్, రాజశేఖర్, పాతపేట వెంకటేష్, ఖయ్యుమ్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాటల్లేవు.. మాట్లాడుకోవడాలు లేవు

## భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు



**వాషింగ్టన్,,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు.అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నించింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

## ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ



**తిరుమల,,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
శావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్ణుత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాధుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం డేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశు భ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

## ప్రతి పథకం వెనకా కమిషన్ల బాగోతం

## ఏ పనిచేసినా దోచుకేవడమే లక్ష్యం

## బిఆర్ఎస్ ఎదురుదాడితో తప్పించుకునే ఎత్తుగడ

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో మంత్రి పొంగులేటి విమర్శలు



**హనుమకొండ,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమిషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. వారు ఏ పని చేసినా కమిషన్ల కోసమే చేశారని అన్నారు. తెలంగాణను అడ్డంగా దోచుకున్నారని మండిపడ్డారు. ప్రతి పథకంలో కమిషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. హన్మకొండ జిల్లాకేంద్రం బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటు-న్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహిమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు- మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా ఎంపిక చేసినట్లు చెప్పారు. 'పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు.. ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పాం. పేదల ముఖంలో నవ్వు చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను కొందరికి మాత్రమే ఇచ్చింది. పదేళ్ల పాటు- ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు- జమ చేశాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం వేల కోట్ల కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలింది. నిర్మాణంలో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టింది. బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను




కేంద్రంలోని భాజపా ఆమోదించలేదు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న భాజపాకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి తెలిపారు.

# భారత్ వ్యూహాత్మక అడుగులు

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ

## తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ




**మాస్కో,,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొంటోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శించారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు-ందని, దీన్ని డబుల్ స్టాండర్డ్స్ అనకూడదా? అని విమర్శించారు.మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ- కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుందన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్-రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట


## నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం



**న్యూఢిల్లీ,,ఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికిఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దివాలా పేర్కొన్నారు. అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రి-టైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధించేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒక లేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్యవేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

# 14మందికి ఐపిఎస్‌లుగా పదోన్నతి

**అమరావతిఆగస్టు 08. ఆంధ్ర ప్రగతి:**
కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్ని-కై-నా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు- ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ- పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది.దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ- విడుదల చేసింది.



# 17 ఏళ్లకే కెప్టెన్.. వరల్డ్ రికార్డు నమోదు!



టీమిండియాలో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశి రికార్డుల గురించే ఇటీవల కాలంలో ఎక్కువగా చర్చ జరిగింది. అయితే, క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించిన మరొక యువ కెప్టెన్ జాక్ వుకుసిక్ గురించి తెలుసుకుందాం. ఈ యువ క్రికెటర్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు.టీనేజ్ క్రికెటర్లు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టడం అనేది ఇప్పుడు సర్వసాధారణం. అయితే, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టడం అనేది చాలా అరుదు. ఇప్పుడు జోక్ వుకుసిక్ అనే 17 ఏళ్ల యువ క్రికెటర్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అతి చిన్న వయసులో కెప్టెన్సీ పగ్గాలు చేపట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. జోక్ వుకుసిక్ అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 17 సంవత్సరాల 311 రోజుల వయసులో క్రొయేషియా తరపున సైప్రస్‌పై కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి ఈ రికార్డును సాధించాడు. 2022లో ఫ్రాన్స్ కెప్టెన్ నోమాన్ అమ్జాద్ (18 ఏళ్ల 24 రోజులు) పేరిట ఉన్న రికార్డును జోక్ బద్దలు కొట్టాడు. కొద్ది రోజుల క్రితం, వైభవ్ సూర్యవంశీ అనే 14 ఏళ్ల యువ క్రికెటర్ టీ20ల్లో అతి చిన్న వయసులో సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. అదే విధంగా, జోక్ వుకుసిక్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోనే కాదు, టీ20లలో కూడా కెప్టెన్సీ చేసిన అతి చిన్న వయసు క్రికెటర్‌గా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ చిన్న వయసులో సెంచరీ సాధిస్తే, జోక్ వుకుసిక్ చిన్న వయసులో కెప్టెన్‌గా నిలిచి రికార్డు నెలకొల్పాడు.టీ20 క్రికెట్‌లో అత్యంత చిన్న వయసులో కెప్టెన్సీ చేసిన రికార్డు గతంలో పాకిస్తాన్ ఆటగాడు తైమూర్ అలీ పేరిట ఉండేది. అతను 2009లో 17 ఏళ్ల 358 రోజుల వయసులో క్వెట్టా బియర్స్‌కు కెప్టెన్సీ చేశాడు. 16 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఆ రికార్డును జోక్ వుకుసిక్ బద్దలు కొట్టాడు. ఈ యువ క్రికెటర్ భవిష్యత్తులో కూడా ఇలాంటి అద్భుతాలు సృష్టిస్తాడని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అత్యాచారం కేసులో చిక్కుకున్న క్రికెటర్ హైదర్ అలీ

పాకిస్తానీ క్రికెటర్ హైదర్ అలీని అత్యాచారం కేసులో భాగంగా గ్రేటర్ మాంచెస్టర్ పోలీసులు అరెస్టు చేశారు. అతను పాకిస్తాన్ ఎ జట్టుతో కలిసి ఇంగ్లాండ్ పర్యటనలో ఇంగ్లాండ్ లయన్స్‌తో ఆడటానికి వెళ్ళాడు. మాంచెస్టర్ పోలీసులు ఇమెయిల్ ద్వారా, "సోమవారం, ఆగస్టు 4, 2025న అత్యాచారం గురించి ఫిర్యాదు అందిన తర్వాత, మేము 24 ఏళ్ల వ్యక్తిని అరెస్టు చేశాము" అని తెలిపారు. పాకిస్తానీ క్రికెటర్ హైదర్ అలీ 2 అక్టోబర్ 2000న పాకిస్తాన్ పంజాబ్‌లో జన్మించాడు. 24 ఏళ్ల ఈ క్రికెటర్ పాకిస్తాన్ తరపున వన్డే, టీ20లలో అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు, అతను భారత్‌తో జరిగిన ప్రపంచ కప్‌లో మ్యాచ్ ఆడాడు. అతనికి ఆటలో రోహిత్ శర్మ ఆదర్శమని చెబుతుంటాడు. అతను పీఎస్ఎల్ లో ఇస్లామాబాద్ యునైటెడ్ తరపున ఆడతాడు. 2023లో ఇంగ్లాండ్ కౌంటీ క్లబ్ డెర్బీషైర్‌లో ఆడాడు. హైదర్ అలీ 2 అక్టోబర్ 2000న పాకిస్తాన్ పంజాబ్‌లోని అటాక్‌లో జన్మించాడు, అతని తండ్రి భూస్వామి. అతని సోదరుడు రావల్పిండి రామ్స్ తరపున ఆడాడు.




2015లో హైదర్ టేప్ బాల్ క్రికెట్‌తో తన క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించాడు, కొన్ని నెలల తర్వాత అతను అల్ ఫైసల్ క్రికెట్ క్లబ్‌లో చేరాడు.హైదర్ అలీ సెప్టెంబర్ 2019లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి ప్రవేశించాడు. తర్వాత ఏడాది అంటే సెప్టెంబర్ 1, 2020న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. వికీపీడియా ప్రకారం, అలీ భారతీయ క్రికెటర్ రోహిత్ శర్మను తన ఆదర్శంగా తీసుకుంటాడని తెలుస్తోంది.

హైదర్ అలీ 35 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లలో భారత్‌తో కేవలం ఒకే మ్యాచ్ ఆడాడు, అది కూడా ప్రపంచ కప్‌లో. అతను 23 అక్టోబర్ 2022న మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లో ఆడాడు. అయితే, అతను అందులో సరిగా ఫెర్ఫార్మ్‌చేయలేకపోయాడు. అతను కేవలం 2 పరుగులు చేసి హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ విరాట్ కోహ్లీ 82 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అలీ నవంబర్ 1, 2020న జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో తన వన్డే అరంగేట్రం చేశాడు. దీనికి ముందు, సెప్టెంబర్ 1, 2020న, అతను ఇంగ్లాండ్‌తో మాంచెస్టర్‌లో టీ20 అరంగేట్రం చేశాడు. అతను 2023లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు, అయితే అతను త్వరలో జాతీయ జట్టులోకి తిరిగి వస్తాడని భావించారు, కాని అంతకు ముందే అత్యాచారం ఆరోపణలు వచ్చాయి. దీని తరువాత, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు విచారణ పూర్తయ్యే వరకు అతన్ని సస్పెండ్ చేసింది.హైదర్ అలీ 2 వన్డే మ్యాచ్‌లలో మొత్తం 42 పరుగులు చేశాడు. 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 32 ఇన్నింగ్స్‌లలో అలీ 124.69 స్ట్రైక్ రేట్‌తో 505 పరుగులు చేశాడు, ఇందులో 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

# సిరాజ్ గాయపడకుండా కాపాడుకోవాలి

● టీమిండియా మాజీ పేసర్ ఆర్పీ సింగ్




ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించి అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను నిలువరించి.. బుమ్రా లేకపోయినా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో మహ్మద్ సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్. ఇప్పుడు టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత, భారత మాజీ ఆటగాడు మహ్మద్ సిరాజ్ గురించి పెద్ద ప్రకటన చేశాడు. మహ్మద్ సిరాజ్ గాయపడకుండా కాపాడాలని టీమిండియా మాజీ పేసర్ ఆర్పీ సింగ్ టీమిండియా మేనేజ్‌మెంట్‌ను హెచ్చరించాడు. ఆర్పీ సింగ్ మాట్లాడుతూ.. ఫాస్ట్ బౌలర్లకు గాయాలు కావడం చాలా పెద్ద ప్రమాదం అని అన్నాడు. ఎందుకంటే వారు చాలా తక్కువ సమయంలో చాలా మ్యాచ్‌లు ఆడారు. బుమ్రా వర్క్‌లోడ్‌ను మ్యానేజ్ చేసినట్లే, సిరాజ్ వర్క్‌లోడ్‌ను కూడా మ్యానేజ్ చేయాలి. సిరాజ్ కూడా ఇప్పుడు బుమ్రా లీగ్‌లోకి వచ్చాడు. అతను గాయపడకుండా కాపాడుకోవాలి. మనం అతని పనిభారాన్ని తీవ్రంగా పరిగణించాలి. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అతను నిజంగా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్ట్ మ్యాచ్‌ల్లో మొహమ్మద్ సిరాజ్ 23 వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. తొలిసారిగా మొహమ్మద్ సిరాజ్ ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా గురించి మాట్లాడుతూ ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు, భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ జస్ప్రీత్ బుమ్రా పూర్తిగా ఫిట్‌గా లేనందున మూడు టెస్టులలో మాత్రమే పాల్గొంటారని ధృవీకరించారు. అతను మొదటి, మూడవ, నాల్గవ టెస్ట్ మ్యాచ్‌లలో పాల్గొన్నాడు.ఐదవ టెస్ట్ మ్యాచ్‌లో మొహమ్మద్ సిరాజ్ మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. దీని కారణంగా ఇంగ్లాండ్, భారత్ మధ్య టెస్ట్ సిరీస్ 2-2తో డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ గెలవడానికి ఇంగ్లాండ్ 374 పరుగులు అవసరమైన టైమ్‌లో వారు 367 పరుగులు మాత్రమే చేయగలిగారు. మొహమ్మద్ సిరాజ్ ఆటతీరును చాలా మంది అభిమానులు, క్రికెట్ నిపుణులు ప్రశంసించారు.

# ఆసియాకప్‌లో పలువురు ఆటగాళ్లు ఆడటంపై సందిగ్ధత!?

ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత్ అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించిన సంగతి తెలిసిందే. 2-2తో సిరీస్ సమం చేయడంతోపాటు సిరీస్ లో తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఓవరాల్ గా 33 సెషన్లలో భారత్ ఆధిక్యం దక్కించుకోగా. ఇంగ్లాండ్ కేవలం 21 సెషన్లకే పరిమితమైంది. మరో 18 సెషన్లలో ఇరుజట్లు ఉమ్మడిగా ఆధిక్యంలో నిలిచాయి. అయితే ఈ సిరీస్ లో విశేషంగా రాణించిన కొంతమంది భారత స్టార్లు వచ్చే నెల నుంచి జరగబోయే ఆసియాకప్ లో ఆడటం లేదు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఇంగ్లాండ్ పై 3 టెస్టులు మాత్రమే ఆడిన బుమ్రా.. 14 వికెట్లతో రాణించాడు. తనను మెయిన్ గా టెస్టులకు, అదికూడా ముఖ్యమైన సిరీస్ లలోనే ఆడిస్తుండటంతో టీ20 ఫార్మాట్ లో జరుగుతున్న ఆసియాకప్ కు తను దూరమయ్యే అవకాశముంది. హెడ్ కోచ్ గా గౌతం గంభీర్ శకం మొదలయ్యాక, టీ20లలో యువరక్తంతో ఉరకెలెత్తుతోంది. ఈ క్రమంలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ కు ఓపెనింగ్ పొజిషన్ లో చోటు దక్కడం లేదు. సంజూ శాంసన్, అభిషేక్ శర్మ కుదురుకోవడంతో ఫస్ట్ చాయిస్ ఓపెనర్లుగా వారినే ఆడిస్తున్నారు. కాస్త స్లోగా ఆడే గిల్.. టీ20 ప్రణాళికల్లో ప్రస్తుతానికి లేదు. అలాగే దులీప్ ట్రోఫీలో నార్త్ జోన్ కు తను కెప్టెన్ గా ఎన్నికవడంతో ఆసియాకప్ నుంచి తను తప్పుకోక తప్పదు. తను కూడా ఓపెనర్ కాబట్టి, ప్రస్తుతానికి ఓపెనింగ్ పొజిషన్ లో ఖాలీ లేకపోవడంతో తను ఆసియా కప్ లో ఆడలేడు. అలాగే తను వెస్ట్ జోన్ కు




ఎంపికవడంతోపాటు దులీప్ ట్రోఫీలో ఆడటంతో జైస్వాల్ ఆసియా కప్ ను మిస్సవ్వక తప్పదు. 2022 ప్రపంచకప్ తర్వాత టీ20 జట్టులో రాహుల్ అంతగా ఆడటం లేదు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ శాంసన్ ఆడుతుండటంతో తనకు చాన్స్ దొరకడం లేదు. అలాగే రిజర్వ్ లుగా ధ్రువ్ జురెల్, జితేశ్ శర్మ ఉండటంతోపాటు వయసు పైబడటం కూడా రాహుల్ ను ఈ ఫార్మాట్ కు దూరం చేస్తోంది. అయితే ఐపీఎల్లో తను ఈ ఏడాది 500ంకుపైగా పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ పర్యటనలో పాదం గాయంతో ఐదో టెస్టుకు దూరమైన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ .. ఆసియా కప్ కు కూడా దూరమవడం ఖాయం. అయితే గత కొంతకాలంగా తను టీ20 ప్రణాళికల్లో లేదు. ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా సంజూ ఉండటంతో పంత్ కు చాన్స్ దక్కడం లేదు. అయితే టెస్టుల్లో మాత్రం పంతే ఫస్ట్ చాయిస్ వికెట్ కీపర్ గా ఉన్నాడు. ఇక ఈ ఏడాది ఐపీఎల్లో పేలవ ఫామ్ రిత్యా, కొంతకాలంపాటు టీ20ల్లో జాతీయ జట్టు తరపున చోటు దక్కక పోవచ్చు.

# గాయంతో ఆసియా కప్‌కు రిషబ్ పంత్ దూరం



ఆసియా కప్ 2025 మొదలవడానికి కేవలం ఒక నెల మాత్రమే సమయం ఉంది. ఈ లోగా క్రికెట్ అభిమానులకు షాకింగ్ న్యూస్. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ఈ టోర్నీ ప్రారంభం కానుంది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషభ్ పంత్ గాయం కారణంగా ఆసియా కప్ నుంచి తప్పుకుంటున్నారని సమాచారం. ఆసియా కప్ మాత్రమే కాకుండా, దీని తర్వాత వెస్టిండీస్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో పంత్‌కు ఈ గాయం అయింది. ఆ మ్యాచ్‌లో గాయంతోనే బ్యాటింగ్ చేసి హాఫ్ సెంచరీ సాధించినా, చివరి టెస్టుకు ఆయన దూరమయ్యారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, పంత్ ఆసియా కప్‌కు దూరంగా ఉండనున్నారు. ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టులో క్రిస్ వోక్స్ వేసిన ఒక బంతి రిషభ్ పంత్ కుడి కాలి బొటనవేలికి బలంగా తగిలింది. రివర్స్ షాట్ ఆడబోయినప్పుడు ఈ గాయం జరిగింది. గాయం తర్వాత పంత్ మైదానాన్ని వీడారు. స్కానింగ్‌లో ఆయన బొటనవేలికి ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. అయినప్పటికీ, ధైర్యంగా బ్యాటింగ్‌కు వచ్చి కీలకమైన హాఫ్ సెంచరీ సాధించారు. దీని తర్వాత ఐదో టెస్టుకు ఆయన దూరమయ్యారు. వైద్య నిపుణుల ప్రకారం.. పంత్ కోలుకోవడానికి దాదాపు 6 వారాల సమయం పడుతుంది. ఈ కారణంగానే సెప్టెంబర్‌లో జరిగే ఏషియా కప్‌కు ఆయన అందుబాటులో ఉండరని తెలుస్తోంది. అక్టోబర్ 2 నుంచి మొదలయ్యే వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో కూడా పంత్ ఆడటం కష్టం అని రిపోర్ట్స్ చెబుతున్నాయి. రిషభ్ పంత్ ఆస్ట్రేలియా పర్యటనతో తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఒకవేళ ఆ పర్యటనకు కూడా పంత్ అందుబాటులో లేకపోతే, దాని తర్వాత భారత్‌కు వచ్చే దక్షిణాఫ్రికా జట్టుతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో ఆయన తిరిగి మైదానంలోకి వచ్చే అవకాశం ఉంది.ఏషియా కప్‌లో భారత్ షెడ్యూల్:సెప్టెంబర్ 10: వర్సెస్ యూఏఈ (దుబాయ్)సెప్టెంబర్ 14: వర్సెస్ పాకిస్తాన్ (దుబాయ్) సెప్టెంబర్ 19: వర్సెస్ ఒమన్ (అబుదాబి)

# టెస్టు ర్యాంకింగ్స్‌లో దిగజారిన గిల్ ర్యాంకు!?

ఇంగ్లాండ్ తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో భారత టెస్టు కెప్టెన్ శుభమాన్ గిల్ విశేషంగా రాణించిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ గడ్డపై రాణించలేదని, అతని అత్యధిక స్కోరు కేవలం 30 మాత్రమే అని ఎద్దేవా చేసిన వారికి, తన బ్యాటింగ్ తో సమాధానమిచ్చాడు. ఈ సిరీస్ లో నాలుగు సెంచరీలతోపాటు 754 పరుగులు సాధించి, సిరీస్ లీడింగ్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అలాగే ఒక టెస్టు సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన టీమిండ్షియా కెప్టెన్ గా కూడా గిల్ రికార్డులకెక్కాడు. అయినప్పటికీ, ఇటీవల ప్రకటించిన ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ లో తన ర్యాంకు దిగజారింది. ఏకంగా నాలుగు స్థానాలు కోల్పోయాడు. ఇందుకు గల కారణం.. అతను ఐదో టెస్టులో విఫలం కావడమేనని తెలుస్తోంది. ఈ టెస్టులో కేవలం 32 రన్స్ మాత్రమే చేసిన గిల్ ఏకంగా టాప్-9 నుంచి 13కి పడిపోయాడు. అయినా కూడా ఈ మ్యాచ్ లో ఇండియా ఆరు పరుగులతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేసి, సిరీస్ ను 2-2తో సమం చేసింది.ఇక ఈ సిరీస్ లోనే ఐదు టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ గా నిలిచిన మహ్మద్ సిరాజ్.. లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఆఖరి టెస్టులో ఒక ఫైఫర్ తో సహా తొమ్మిది వికెట్లు తీశాడు. దీంతో తన కెరీర్ బెస్ట్ ర్యాంకుకు చేరుకున్నాడు. తాజాగా ప్రకటించిన ర్యాంకుల్లో 15వ ర్యాంకును దక్కించుకున్నాడు. అదే టెస్టులో విశేషంగా రాణించిన మరో పేసర్ ప్రసిధ్ కృష్ణ కూడా తన కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. తను 59వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఇక ఈ సిరీస్ లో ఐదో టెస్టులో ఆడిన గస్ అట్కిన్సన్ టాప్ -10 బౌలర్ల జాబితాలో చోటు దక్కించుకోగా, ఇంగ్లీష్ లీడింగ్ వికెట్ టేకర్ జోష్ టంగ్ కూడా కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకున్నాడు. మరోవైపు ఐదో టెస్టులో సెంచరీతో దుమ్ము రేపిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కెరీర్ బెస్టు ర్యాంకును దక్కించుకన్నాడు. ఈ సిరీస్ లో తొలి టెస్టులో శతకం బాదిన ఈ యువ ఓపెనర్.. ఆ తర్వాత కీలకమైన ఐదోటెస్టు రెండో ఇన్నింగ్స్ లోనూ సెంచరీని బాదాడు. నిజానికి ఈ టెస్టులో టాప్ స్కోరర్ తనే. ఈక్రమంలో అటు ఆస్ట్రేలియా, ఇటు ఇంగ్లాండ్ లోనూ ఆడిన తొలి టెస్టులోనే సెంచరీ చేసిన భారత క్రికెటర్ గా గుర్తింపు పొందాడు. ఇప్పుడీ టాప్-5 ర్యాంకుతో తనలో మరింతగా ఆత్మవిశ్వాసం పొందిందనడలో సందేహం లేదు. జో రూట్, హేరీ బ్రూక్ వరుసగా తొలి రెండు స్థానాలలో కొనసాగుతున్నారు.





# మళ్లీ లైన్‌లోకి అనుపమ పరమేశ్వరన్

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. -టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్స్ట్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.

# లారెన్స్ బ్రదర్స్ బుల్లెట్ బండి




ట్యాలెంట్ పవర్‌హౌస్‌గా పేరుగాంచిన రాఘవ లారెన్స్, ఆయన తమ్ముడు ఎల్విన్ కలిసి లీడ్ రోల్స్‌లో నటించిన తాజా చిత్రం 'బుల్లెట్టు- బండి'. మిస్టరీ, క్రైమ్, యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి తమిళ చిత్రం డైరీ ఫేం దర్శకుడు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహించారు. ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై కతిరేసన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో, తెలుగు అమ్మాయి వైశాలి రాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా సినిమా మేకర్స్ శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే మొదటి షాట్ నుంచే కథలోకి లాగేసే రీతిలో కట్ చేయబడింది. విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉండగా, శ్యామ్ సిఎస్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీ-జర్ మొత్తానికి ప్రధాన హైలైట్‌గా నిలిచింది.
గతేడాది 'జిగర్తాండా డబుల్ ఎక్స్' సినిమాతో మంచి విజయాన్ని సాధించిన లారెన్స్, ఈ చిత్రంతో కూడా హిట్ కొట్టడం ఖాయమనే హైప్ క్రియేట్ అయ్యింది. మరో విశేషం ఏమిటంటే, రియల్ స్టార్, స్వర్గీయ శ్రీహరి భార్య డిస్కో శాంతి ఈ మూవీతో చాలాకాలం తర్వాత రీ-ఎంట్రీ-ఇస్తున్నారు. అలాగే టాలీవుడ్ కమెడియన్ సునీల్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు, అయితే అతని డబ్బింగ్ కొంచెం భిన్నంగా అనిపిస్తోంది. మొత్తానికి మంచి బజ్ క్రియేట్ చేసింది.

# సుధీర్ బాబు జటాధార




'జటాధర'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు సుధీర్‌బాబు . ఆయన హీరోగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రానుంది. విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యత ఉన్న చిత్రమిది. సోనాక్షి సిన్హా కథానాయిక. తాజాగా ఈ సినిమా టీ-జర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. ఇందులో సోనాక్షి పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. దురాశకు, త్యాగానికి మధ్య జరిగే పోరాటాన్ని చూసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని చిత్రబృందం పేర్కొంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నాని 'ప్యారడైజ్' నుంచి సెకండ్ పోస్టర్ రిలీజ్





నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం శుక్రవారం సాయంత్రం నాని రెండో పోస్టర్‌ను విడుదల చేసింది. 'జడల్' అనే పాత్రలో నాని కనిపిస్తున్న ఈ పోస్టర్, ఆయన యాటిట్యూడ్‌ను స్పష్టంగా చూపిస్తూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.
ఈ పోస్టర్‌ను నాని తన ఎక్స్ ఖాతాలో పంచుకుంటూ, "వాడి తీరు. నేను ఒక్క అంగుళం కూడా కదలను. యుద్ధాన్ని నా వద్దకు తీసుకురండి. ఎదురుచూస్తున్నా" అని రాసుకొచ్చారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కూడా పోస్టర్‌ను షేర్ చేస్తూ, "నా జడల్. వాడి యాటిట్యూడ్. ప్రపంచం అతనికి వ్యతిరేకంగా ఉండొచ్చు, అంతమైపోవచ్చు. కానీ వాటన్నింటినీ ఒంటరిగానే ఎదుర్కొంటాడు. మునుపెన్నడూ లేని విధంగా ఎదుగుతాడు" అని పేర్కొన్నారు. ఈ క్యాప్షన్లు సినిమాలోని పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి.సినిమాలోని ప్రతి పాత్రను రెండు పోస్టర్ల ద్వారా పరిచయం చేస్తామని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ముందుగా ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే శుక్రవారం ఉదయం ఒక పోస్టర్, సాయంత్రం రెండో పోస్టర్‌ను విడుదల చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. "అందరిలో ప్రత్యేకంగా నిలవాలనుకున్నాడు. అందుకే సింహాసనంపై కూర్చోవాలని నిర్ణయించుకున్నాడు. మా నేచురల్ స్టార్ నాని బాక్సాఫీస్‌ను ఏలుతాడు" అని నిర్మాణ సంస్థ ఎస్ఎల్‌వి సినిమాస్ ధీమా వ్యక్తం చేసింది.నాని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. ఇటీవలే ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ పర్యవేక్షణలో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరించారు. ఈ సన్నివేశం కోసం విదేశీ స్టంట్ మాస్టర్లు కూడా పనిచేశారని, ఇది సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ప్రముఖ హిందీ నటుడు, 'కిల్' ఫేమ్ రాఘవ్ జుయల్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.'ది ప్యారడైజ్' చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ సహా మొత్తం ఎనిమిది భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

# చిత్రీకరణలు ఆపాల్సిందే

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం

సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్లతో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.స్టూడియోలు, ఔట్ డోర్ యూనిట్లు- అనుమతి లేకుండా ఎలాంటి సేవలు అందించవద్దు. ఈ ఆదేశాలను నిర్మాతలు, స్టూడియో యజమానులు తీవ్రంగా పరిగణించాలి. తెలుగు సినీ పరిశ్రమలోని 24 విభాగాల ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్లు ఏకపక్షంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. చర్చలు, సంప్రదింపులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దూరంగా ఉండాలి. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.


# విడుదలకు సిద్ధమవుతున్న అఖండ-2




నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహా, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన అఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.

# వార్-2..కూలీపై సర్వత్రా ఆసక్తి

## హీరోల ఎంట్రీపై ఉత్కంఠ కలిగించేలా మేకింగ్



ఎన్టీఆర్ వార్-2. రజనీకాంత్ కూలీ చిత్రాలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ రెండూపోటీగా విడుదలవుతున్నాయి. సినిమా స్టార్ కాగానే హీరో కనిపించే విధానానికి చెక్ పెట్టేస్తున్నారు మేకర్స్. గతంలో ఓ స్పెషల్ సాంగ్ లేదా ఓ చిన్న ఎలివేషన్లతో హీరో ఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం మినిమం అరగంట గ్యాప్ ఉండాల్సిందే. ఈ మధ్య సలార్, కల్కిలో అరగంట తర్వాతే యంగ్ రెబల్ స్టార్ దర్శన భాగ్యం లభించింది.. జస్ట్ కటౌట్ కనిపిస్తే చాలు అనుకుంటు-న్న ఫ్యాన్స్. ఈ గ్యాప్ పెద్దగా లెక్క చేయడం లేదు. ఇప్పుడు కూలీ, వార్ 2లో రజనీకాంత్, జూనియర్ ఎంట్రీ- కూడా ఇలాగే ఎ÷-లాన్ చేసినట్లు- టాక్ నడుస్తోంది. కూలీలో రజనీకాంత్ స్క్రీన్ పై కనిపించేంది మూవీ స్టార్ట్ అయిన గంట తర్వాత అన్నది బజ్ నడుస్తోంది. ఈ గంటలోనే మిగిలిన క్యారెక్టర్లన్నింటినీ చూపించబోతున్నాడట లోకేశ్ కనగరాజ్. అటు- బాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమౌతున్న తారక్ కూడా -టైటిల్ కార్డ్స్ పడిన అరగంట తర్వాతే కనిపించబోతున్నాడట. వార్ 2లో హృతిక్- తారక్ ఫేస్ ఆఫ్ అండ్ సాంగ్ స్క్రీన్ తగలబడి పోతాయంటున్నారు బాలీవుడ్ క్రిటిక్స్. ఇలా హీరోలను సినిమా స్టార్టయిన అరగంటకు, గంటకు చూపించి ప్రేక్షకుడికి అ-టె-న్షన్ క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఏదేమైనా తమ ఫేవరేట్ హీరోల కోసం ఎంత సేపైనా వెయిట్ చేసేందుకు రెడీగానే ఉన్నారు డై హార్ట్ ఫ్యాన్స్. రెండు హై ఆక్టేన్ మూవీస్ కూలీ, వార్ 2 బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ వార్‌కు రెడీ అవుతున్నాయి. రెండూ తెలుగు సినిమాలు కాదు కానీ అలా అని పొరుగు సినిమాలనీ తీసేయలేం. ఎందుకంటే ఇద్దరు టాలీవుడ్ బిగ్గెస్ట్ స్టార్ హీరోలు నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ఈ చిత్రాల్లో భాగం కాబోతున్నారు. సో మన సినిమాలుగా రిసీవ్ చేసుకుంటున్నారు టాలీవుడ్ ఆడియన్స్. మరి ఆగస్టు 14న ఏ సినిమా హిట్ టాక్ తెచుకుంటుందో బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ సౌండ్ చేస్తుందో లెట్స్ వెయిట్.